## ఆంధ్రప్రదేశ్ ఎన్నికల షెడ్యూల్

- నోటిఫికేషన్ : 18 - 04 - 2024
- నామినేషన్ల గడువు : 25 - 04 - 2024
- నామినేషన్ల పరిశీలన : 26 - 04 - 2024
- ఉపసంహరణ : 29 - 04 - 2024
- పోలింగ్ తేదీ : 13 - 05 - 2024
- ఓట్ల లెక్కింపు : 04 - 06 - 2024


RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

ఏప్రియల్ : 13 శనివారం సంపుటి : 28 సంచిక : 77


# నాయకుల వ్యక్తిత్వం చూసి పట్టం కట్టండి

- ప్రజలకు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా పిలుపు
- కశ్శెట్టి ఆధ్వర్యంలో 27వ వార్డు లో అన్నా రాంబాబు ప్రచారం



అగ్ని న్యూస్,మార్కాపురం: వ్యక్తిత్వం, మంచితనం, పనితీరును చూసి వచ్చే ఎన్నికల్లో ఓట్లు వేయాలని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఉదయం పట్టణంలోని 27 వ వార్డు లో కౌన్సిలర్ కశ్శెట్టి నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మంచి నాయకుడిని ఎన్నుకోవాలి అని అన్నారు. సంపాదన కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని, సేవకుడిగా ఉంటా అని హామీ ఇచ్చారు. గిద్దలూరు నియోజకవర్గంలో తన పనితీరు, నీతిగా నిజాయితీగా పనిచేసిన విధానాన్ని గుర్తించి ఆదరించాలని, ఆశీస్సులు అందించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమం మునిసిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ లు ఇస్మాయిల్ అంజమ్మ శ్రీనివాస్,నాయకులు గుంటక సుబ్బారెడ్డి, గొలమారు శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ లు డాక్టర్ కనకదుర్గ, కశ్శెట్టి నగేష్, సిరాజ్, పార్వతి,కో ఆప్షన్ మెంబర్ గుంటక వనజాక్షి చెన్నారెడ్డి వందలాదిగా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో టీడీపీ కి బిగ్ షాక్

- టీడీపీ ని వీడి వైకాపా లో చేరిన 35 కుటుంబాలు

మిగతా 2 లో....



### ప్రతి మహిళనూ లక్షాధికారిగా చూడాలన్నదే

## జగనన్న లక్ష్యం



- ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ సతీమణి కల్పనారెడ్డి

అగ్ని న్యూస్,గిద్దలూరు: పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు నవరత్నాల సంక్షేమ పథకాలు అందించారని, అందులో భాగంగానే పావలా వడ్డీ కార్యక్రమం అమలు చేశారని గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డి సతీమణి కల్పనారెడ్డి పేర్కొన్నారు. ప్రతి మహిళా లక్షాధికారి కావడమే జగనన్న లక్ష్యం అని అన్నారు. శుక్రవారం ఆమె గిద్దలూరు పట్టణంలో తన భర్త నాగార్జున రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడచిన ఐదేళ్ల లోనే 85 లక్షల మంది మహిళలకు 7000 కోట్ల రూపాయిలను పావలా వడ్డీకే బ్యాంకుల ద్వారా అందించారని, వివిధ వర్గాల ప్రజలు, స్వయం సహాయక సంఘాల మహిళలు పావలా వడ్డీ రుణాల ద్వారా చిరు వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహించారని తెలిపారు. తమ కాళ్లపై

### ప్రతి మహిళనూ లక్షాధికారిగా చూడాలన్నదే

# జగనన్న లక్ష్యం

మొదటి పేజీ తరువాయి



తాము నిలబడేలా ప్రతి కుటుంబానికే దిక్సూచిలా మహిళలను నిలిపిన ఘనత వై ఎస్ , జగనన్న తెచ్చిన పావలావడ్డీ పథకానిదే. ఇదే పథకాన్ని తరువాత రైతులకూ వర్తింప చేసారని.... కావున జగనన్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరు,డ్వాక్రా అక్క చెల్లెమ్మలు గుర్తించి గిద్దలూరు,ప్రజలఅభివృద్ధి కోసం, జగనన్న ను మరో సారి గెలిపించాలని, అందుకోసం జగనన్న బలపరిచిన గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి  కుందూరు నాగార్జున రెడ్డి కి, ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మి ఆశీస్సులు తెలియజేయాలని కల్పనా రెడ్డి ప్రజలను, నాయకులను,కార్యకర్తలను,డ్వాక్రా అక్క చెల్లెమ్మలను కోరారు.ముందుగా గిద్దలూరు టౌన్ 2 వ వార్డులోని నంద్యాల బాలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా ప్రతినిధులు పులమాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం గణేష్ నగర్ సెంటర్ వినాయక స్వామి గుడిలో కల్పనా రెడ్డి, కుటుంబ సభ్యులు స్వామి వారికి పూజలు చేసి 2 వ వార్డులోని ప్రతి గడప - గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి ఐదేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కెపి నాగార్జున రెడ్డి సోదరీమనులు పద్మావతి, అరుణ,కుటుంబ సభ్యులు, నగర పంచాయితీ  చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్ లు ఆర్డీ రామకృష్ణా రావు, కాతా దీపిక, జెసియస్ టౌన్ కన్వీనర్ ఈశ్వర్ నాయుడు, బాదం గోపాల్, కో - ఆప్షన్  షేక్ మస్తాన్ వలీ ,కౌన్సిలర్లు దొంతా లక్ష్మీదేవి,మత్తయ్య, దేమా శ్రీ రాములు,మానం బాలి రెడ్డి,ముద్దర్ల శ్రీను,నాసరి శ్రీను,పోలేపల్లి శివ,శెక్షవలి,పెద్ద వలీ, గర్రే సుబ్బారావు, పరుచూరి నాగేశ్వర రావు, గౌనా రంజిత్ ,చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కంచిపల్లే సర్పంచి సమాధుల రాజేశ్వరి,నిర్మలాదేవి,రమాదేవి,అనసూయమ్మ,హారూన్ రషీద్,అంబవరపు శ్రీకాంత్ రెడ్డి, కోటా రఘు, సూరేపల్లి రామకృష్ణ,గఫూర్, కలువ సుబ్బారావు, పాలుగుళ్ళ నరసింహారెడ్డి, సుబ్బా రెడ్డి, సునీల్ రెడ్డి, బాలచెన్నయ్య, అద్దంకి జనార్ధన్, ఖాతా నరసింహ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో టీడీపీ కి బిగ్ షాక్

అగ్ని న్యూస్, పుల్లలచెరువు: పుల్లలచెరువు మండలంలో టిడిపి నుండి వైసీపీలోకి రోజురోజుకు వలసలు పెరుగుతున్నాయి.శుక్రవారం వైసీపీలో కి 35 టీడీపీ కుటుంబాలు చేరడం తో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కి కొత్త జోష్ వచ్చింది. పుల్లలచేరువు మండలం శతకొడుగ్రామంలో 35 టీడీపీ కుటుంబాలు వైసీపీలో చేరాయి.వీరికి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌పార్టీ కండువా కప్పి వైసీపీలోకి ఆహ్వానించారు.టీడీపీ నుండి వైసీపీ తీర్థం పుచ్చుకున్న వారిలో కర్ల సుధాకర్, కర్ల వెంకయ్య, కర్ల ముసలయ్య, కర్ల యాకోబు, కర్ల దానియేలు, కర్ల రమేష్, కర్ల బసవయ్య, తుడిమెల పెద్ద రత్తయ్య, తుడిమెల చిన్న రత్తయ్య, కర్ల సురేష్,కర్ల చిన్న ఏసు, కర్ల మరియదాసు,కర్ల మరియా బాబు , కర్ల ప్రభుదాసు, బీరెల్ల చిన్నదానయ్య,కర్ల పెద్ద పిచ్చయ్య,కర్ల పెద్ద మోసయ్య,కార్ల చిన్న మోసయ్య, బీరల్ల బాబు ,కంచి పోగు చిన్న వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# రెస్టారెంట్ల పై రాబందుల దాడి

### - తనిఖీ అధికారులం... నాలుగు పార్శిల్లు కట్టండి




అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని పలు రెస్టారెంట్ల పై తనిఖీ అధికారులు రాబందుల మాదిరి దాడులు చేస్తున్నారు. ఏం తమాషా చేస్తున్నారా.. తనిఖీ అధికారులం.. నాలుగు పార్శిల్స్ కట్టండి..ఇదీ ఈ అధికారుల నిజాయితీ. మార్కాపురం పట్టణంలోని ఏ మారుమూల చూసినా బంకుల్లో మద్యం పుష్కలంగా లభిస్తుంది. రోడ్ల మీద నే మందుబాబులు మద్యం సేవించి చిందులు తొక్కుతున్న వైనం కనిపిస్తుంది. పలు మార్లు స్థానిక మహిళలు, మందు బాబుల విపరీత చేష్టలతో విసిగిపోయి అధికారులకు ఫిర్యాదు చేశారు. వీటి గురించి ఏ మాత్రం పట్టించుకోని అధికారులు,రెస్టారెంట్ల లో అనుమతి లేకుండా మద్యం అమ్మకాలు సాగుతున్నాయి అని దాడులు చేస్తున్నారు. నిజాయితీగా పనిచేసి, తప్పులు చేస్తే జరిమానా విధిస్తే ఓకే..అలా కాకుండా ఏమి చిక్కక పోయిన మేం వచ్చాం కదా నాలుగు పార్శిల్స్ కట్టండి అని హుకుం జారీ చేస్తుండడం విశేషం.
 ఈ సంఘటన పై పట్టణం లో ఎక్కడ చూసినా చర్చ జరుగుతుంది. ఆ అధికారుల అడ్డుగోలు వ్యవహారం పై జనం నవ్వుకుంటున్నారు.

# నిన్న అలా... నేడు ఇలా...!

### - ఊసరవెల్లి సిగ్గుపడేలా రాజకీయాలు





అగ్ని న్యూస్,మార్కాపురం:నియోజకవర్గం లో రాజకీయాలు రోజురోజుకు రంగులు మారుతున్నాయి. ఊసరవెల్లి సిగ్గుపడేలా రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. నిన్న అలా..నేడు ఇలా అనే రీతిలో రోజుకో పార్టీ కండువా కప్పుకుంటున్నారు. నిన్న ఒక పార్టీ నుంచి మరో పార్టీ లోకి వెళ్ళిన గ్రామ స్థాయి నాయకులు, 24 గంటల్లోనే తిరిగి మళ్లీ వెనక్కి రావడం విడ్డూరంగా ఉంది. మార్కాపురం మండలంలోని దరిమడుగు గ్రామానికి చెందిన ఎంపీటీసీ కవలకుంట పేతురు తమ్ముడు కమలాకర్ అధికార వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నుంచి టీడీపీ లో చేరాడు. 48 గంటలు గడవక ముందే తిరిగి టీడీపీ ని వీడి స్వంత గూటికి (వైకాపా) చేరాడు. దీంతో ప్రజలు అలా వెళ్ళి, ఇలా వచ్చే నాయకులను విచిత్రం గా చూస్తున్నారు. ఇంతకీ ఈ నాయకులు ఎందుకు వెళ్ళినట్లు, మళ్ళీ హడావుడిగా తిరిగి ఎందుకు వచ్చినట్లో అని జనం జుట్టు పీక్కుంటున్నారు. వైకాపా లో ఉన్న నాయకుడిని, టీడీపీ లో చేర్చడంలో మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి రామాంజులరెడ్డి ప్రమేయం ఉందని సమాచారం. తిరిగి అతనిని స్వంత గూటికి చేర్చడం లో మాజీ జడ్పీటీసీ జవ్వాజి రంగారెడ్డి హస్తం ఉందని సమాచారం. మండలంలోని దరిమడుగు గ్రామంలో రాజకీయం అటుఇటుగా నడుస్తుండడం కొత్త చర్చకు తావిస్తోంది.

## ఇంటర్ ఫలితాల్లో ఎకెవికె విద్యార్ధుల ప్రతిభ

అగ్ని న్యూస్,ఒంగోలు:  ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో స్థానిక ఎకెవికె విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. సీనియర్ ఎంపీసీ లో  969,960,948,930,928,923,901 మార్కులు, సీనియర్ బైపిసి లో  847/1000, సీనియర్ ఎంఈసీ లో 934/1000, సీనియర్ సీఈసీ లో 879,804/1000జూనియర్ ఎంపీసీ లో 408/470జూనియర్ బైపీసీ లో 379/440, జూనియర్ ఎంఈసీ లో 459/500జూనియర్ సీఈసీ లో  463,423/500 సాధించారు.ఈ మార్కులు సాధించడానికి కృషిచేసిన అధ్యాపకులకు, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, కష్టపడి పరీక్షలు రాసిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ చెంచురామయ్య, ప్రిన్సిపల్ కె.వెంకటేశ్వరరెడ్డిలు అభినందించారు.

## ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో



# మెరిసిన కమలా విద్యార్ధులు

అగ్ని న్యూస్, మార్కాపురం : ఏపీ ఇంటర్ ఫలితాలలో స్థానిక కమలా జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచారని కళాశాల ప్రిన్సిపాల్ దేసు సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.సీనియర్ ఎంపీసీ విభాగం నుంచి ఎం వి ఎన్ హిమజ 1000 మార్కులకు గాను 988 మార్కులతో పట్టణంలో మొదటి స్థానం , రాష్ట్రంలో ఐదో స్థానం ,ఏ రాజేష్ 982 ,పి వి ఆర్ యసోధరని 979 మార్కులను సాధించారు. బైపిసి విభాగం నుంచి దూదేకుల అయేషా 1000 మార్కులకు గాను 980 మార్కులతో పట్టణంలో మొదటి స్థానం, ఈ నందిని 957 ,పి అజయ్ 949 సాధించారు.జూనియర్ ఎంపీసీ విభాగం నుంచి గొంట్లా గణేష్ 470 మార్కులకు గాను 455 మార్కులు , పాత్రా ప్రణవి 451, టీ తులసి 450 మార్కులు , బిపిసి విభాగం నుంచి ఎస్కే హిదయతుల్లా 440 మార్కులకు గాను 424 మార్కులు,ఇమ్మడి కిరణ్ 423 ,డి మెహ్బూబ్ 419 మార్కులు సాధించారు.అత్యుత్తమ మార్కులతో పాటు అత్యధిక ఉత్తీర్ణత లో పట్టణంలో మా విద్యార్థులు అగ్ర భాగాన నిలిచారని ప్రిన్సిపాల్ సుధాకర్ తెలిపారు.పట్టణం లో మొదటి స్థానం లో నిలిచిన విద్యార్థులను,సహకరించిన అధ్యాపకులను ,సిబ్బందిని కమలా విద్యా సంస్థల సెక్రటరీ అండ్‌కరస్పాండెంట్ పెనుగొండ పవన్ కుమార్ ,ప్రెసిడెంట్ పెనుగొండ అనంత వెంకట కేశవరావు అభినందించారు.





EEDARA VENKATA PRASANTH REDDY



VENNA HARIKA

# ఇంటర్ ఫలితాలలో శ్రీ గౌతమి విద్యార్థుల ప్రభంజనం

అగ్ని న్యూస్,మార్కాపురం: ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో శ్రీ గౌతమి జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎం.పి.సి.విభాగం నందు మల్లెబోయిన శ్రీరామ్ 976/1000,ఈదర వెంకట ప్రశాంత్ రెడ్డి 974/1000 మార్కులు, బై.పి.సి.విభాగం నందు వెన్న హారిక 960/1000 మార్కులు సాధించారు.మొదటి సంవత్సరం ఎం.పి.సి. విభాగం నందు పృద్వితారక వెంకటశివ 455/470 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 900 మార్కుల పైన 12 మంది విద్యార్థులు సాధించారు. మొదటి సంవత్సరంలో 400 మార్కుల పైన 14 మంది విద్యార్థులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను శ్రీ గౌతమి విద్యా సంస్థల ఛైర్మన్ కనుమర్ల గుండారెడ్డిప్రిన్సిపల్ ఎస్.వి. సత్యనారాయణ, విద్యాసంస్థల ఇన్చార్జి కనుమర్ల శ్రీరామ్ రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన

## ఎంపీ అభ్యర్థి ఈద సుధాకర్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి అజితమ్మ





అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: నియోజకవర్గ ప్రజలారా ఆలోచించండి నన్ను అవమానించిన, నా నియోజకవర్గ ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతోనే మరలా వచ్చా తనపై నమ్మకం ఉంది కాబట్టే ఈరోజు సుమారు 100 కుటుంబాలు తనతో కాంగ్రెస్ పార్టీలో చేరారని బూదాల అజితారావు పేర్కొన్నారు.శుక్రవారం ఒంగోలు ఎంపీ అభ్యర్థి ఈద సుధాకర్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి అజితమ్మలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో పది సంవత్సరాలు ప్రతి ఇల్లు, ప్రతి గడప తొక్కను, ప్రతి సమస్య తనకు తెలుసునని తీర్చే బాధ్యత తనదేనని తన తోటి ఎవరు వచ్చినా ఎవరికి ఇవ్వవలసిన గౌరవం వారికి తన దగ్గర ఉంటుందని అజితారావు పేర్కొన్నారు.ప్రతిసారి నాయకులు చెప్పే మాటలకు మోసపోవడం మానుకొవాలని ఎగుమతి నాయకులు అవసరమా.? మనం చేతకాని వాళ్ళమా అని ప్రశ్నించారు. ఒకసారి టిడిపి ప్రభుత్వం, ఒకసారి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎంతవరకు అభివృద్ధి చేసిందో మీ అందరికీ తెలుసు నని కనీసం ప్రజల త్రాగునీటి సమస్యను సైతం తీర్చలేని నాయకుల పాలనలో మనం ఉన్నామని తెలిపారు.ప్రశ్నించడం మంచి చేయాలని ప్రయత్నం చేయడం నేను చేసిన తప్పిదమా అని, మరొకసారి మోసపోవద్దు స్థానిక నాయకులనే గెలిపించుకుందామని తెలిపారు.యర్రగొండపాలెం ప్రజలకు మంచి చేశానే అనే తప్ప, ఎవరికి ఎలాంటి ద్రోహం చేయలేదని తమపై అనేకమంది అనేక అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారు. అలాంటి వాటికి నేను అదరను, బెదరనని నియోజకవర్గంలో మార్పు రావాలంటే అజితమ్మను గెలిపించండి మీ రుణం తీర్చుకుంటానని తెలిపారు.అధికారం కోసం ఒకరు, అవినీతి కోసం ఒకరు పాటుపడ్డారు. అలాంటి పార్టీలను ఎండగట్టాలని తెలిపారు.కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించండి మీకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించండి అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బూదాల అజితారావు కోరారు.

# పట్టణ సమస్యల పరిష్కరించండి

## - కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో మున్సిపల్ కమిషనర్ కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. పట్టణంలో అన్ని ప్రాంతాలలో నీటి సమస్య తీవ్రంగా ఉందని,బోరు బావుల లో కూడా భూగర్భ జలాలు అడుగంటి నీరు రావడం లేదని, కావున టాంకర్ ల ద్వారా నీటిని సప్లయ్ చేయాలని బిజెపి నాయకులు కోరారు. అంతే కాకుండా పట్టణం లో డ్రైనేజ్ కాలువలు పూడిక తీయడం లేదనీ, పట్టణములో ట్రాఫిక్ సమస్యను ప్రజలు ఎదుర్కొంటున్నారని పెరుగుతున్న జనాభా అనుగుణంగా ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.పట్టణము లో ప్రతి ఏరియాలో సి సి కెమెరాలు ఏర్పాటు చేసి ప్రజలకు భద్రతను కల్పించాలని ఈ సమస్యలు చిరకాలంగా అపరిష్కృతంగా ఉన్నాయని తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు,పట్టణ ప్రధాన కార్యదర్శి డి షరీఫ్, పట్టణ ఉపాధ్యక్షులు యం రమణ, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు మునగనూరి రామకృష్ణ, పట్టణ బి జె వై యం ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్ లు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# గిద్దలూరు అభివృద్ధి ముత్తుముల హయాంలోనే

### - 7 వ వార్డు ఇంటింటి ప్రచారంలో ముత్తుముల పుష్పలీల



అగ్ని న్యూస్,గిద్దలూరు: నియోజకవర్గ అభివృద్ధి అశోక్ రెడ్డి కృషితోనే సాధ్యమైందని వారి సతీమణి ముత్తుముల పుష్పలీల ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గిద్దలూరు పట్టణం, 7వ వార్డులోని మూడు కొళాయిల వీధి, షాజ్ బజారు పూసల బజారు, మోహన్ నగర్ లలో ఇంటింటికి తిరిగి టీడీపీ, జనసేన, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే మహాశక్తి పథకం ద్వారా మహిళలకు ప్రతీ నెల ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతీ నెల 1500, తల్లికి వందనం ద్వారా ఇంట్లో చదువుతున్న ప్రతీ విద్యార్థికి యేటా 15 వేలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,యేటా ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని అన్నీ వర్గాలకు లబ్ది చేకూరుస్తాయన్నారు. గిద్దలూరు నియోజకవర్గం మరింత అభివృద్ధి జరగాలంటే మే 13న జరిగే ఎన్నికల్లో, స్థానికంగా నివాసం ఉండే ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాసుల రెడ్డికి సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, పట్టణ టీడీపీ కౌన్సిలర్లు, జనసేన, బీజేపీ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గోన్నారు.

# పోతలపాడు లో వైసీపీకి షాక్

### - 15 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలంలోని పొతలపాడు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. గ్రామానికి చెందిన 15 వైసిపి కుటుంబాలు కందుల రోహిత్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారిలో మేకల రాజులు, మేకల పెద్దన్న, మేకల చిన్న పెద్దన్న, మేకల పెద్ద రాజన్న మేకల చిన్నకొండయ్య, మేకల చినరాజయ్య,మేకల పెదకొండయ్య, మేకల చినరాజయ్య తదితర 15 కుటుంబాల వారు ఉన్నారు.ఈ సందర్భంగా ఇంటింటికి మన కందుల కార్యక్రమం నిర్వహించారు.వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ అసెంబ్లీ అభ్యర్థిగా కందుల నారాయణ రెడ్డి ని, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రోహిత్ రెడ్డి కోరారు.

# సయ్యద్ మల్లికా ఆధ్వర్యంలో 100 టీడీపీ కుటుంబాలు ఎమ్మెల్యే అన్నా సమక్షంలో వైఎస్సార్సీపీలోకి

### - సాదరంగా ఆహ్వానించిన మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా





అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం పట్టణంలో టీడీపీ కి గట్టి ఎదురు దెబ్బ తగిలింది.తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలు, మదర్ థెరిసా స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షురాలు సయ్యద్ మల్లికా ఆధ్వర్యంలో 100 కుటుంబాలు టిడిపిని వీడి మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు సమక్షంలో శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికీ ఎమ్మెల్యే అన్నా పార్టీ కండువాలు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే అన్నా రాంబాబు విజయానికి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విజయానికి కృషి చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా పార్టీలో చేరిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం అని స్పష్టం చేశారు. అవినీతి, బంధు పక్షపాతం లేకుండా సేవ చేసుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు చిర్లంచర్ల బాలమురళీకృష్ణ,గుంటక సుబ్బారెడ్డి, షెక్షావలి, డాక్టర్ మఖ్బుల్ బాష, చాతరాజుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంచికి పట్టం కడదాం- ఎమ్మెల్యే అన్నాను ఆశీర్వదిద్దాం

### - 34వ వార్డులో ప్రచారం చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా తనయుడు కృష్ణ చైతన్య





అగ్ని న్యూస్,మార్కాపురం: ఆంధ్రప్రదేశ్ రాష్టంలో సంక్షేమం- అభివృద్ధి కొనసాగాలంటే మరలా జగనన్ననే ముఖ్యమంత్రి చేసుకుందామని మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణచైతన్య అన్నారు. మార్కాపురం పట్టణంలోని 34వ వార్డులోని రాయల్ ఎన్ఫీల్డ్ ఏరియా వద్ద నుండి ప్రచారం ప్రారంభించి ఆ వార్డులోని పలు వీధుల్లో ప్రతి ఇంటింటికి తిరిగి మార్కాపురం వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన తండ్రి అన్నా రాంబాబు ని, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డిభాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. వార్డు ఇన్చార్జి రోజ్ లిడియా నేతృత్వంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో అన్నా చైతన్య మాట్లాడుతూ సంక్షేమం- అభివృద్ధి రెండు కళ్లుగా గడిచిన 58 నెలల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్టాన్ని ముఖ్య మంత్రి జగనన్న మరింత అభివృద్ధి చేసారన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో పట్టంకడదాం అన్నారు. ప్రతి ఒక్కరికి మంచి చేసే తన తండ్రి అన్నా రాంబాబు కి,ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పైఓటు వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థించారు. ముందుగా ఎమ్మెల్యే అన్నా తనయుడుని పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు , ప్రజలు ఘనంగా సన్మానించి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని వైసీపీ ముఖ్య నాయకులు చాతరాజుపల్లి శ్రీనివాస్, ఉత్తమ్ కుమార్, రాఘవేంద్ర,ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## నేడు పెద్దారవీడు లో టిడిపి సూపర్ సిక్స్ కార్యక్రమం

- మెట్టు శ్రీనివాస్ రెడ్డి



అగ్ని న్యూస్, పెద్దారవీడు:నేటి సాయంత్రం 4 గంటలకు మండలంలోని పెద్దారవీడు లో సూపర్ సిక్స్ గడప గడప కార్యక్రమం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు మెట్టు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొంటా రని, మండలంలోని తెలుగుదేశం, జనసేన,బీజేపీ రాష్ట్ర, జిల్లా, అనుబంధ, మం డల, క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొ ని జయప్రదం చేయవలసిందిగా మెట్టు శ్రీనివాసరెడ్డి కోరారు.



## నేడు పట్టణం లో విద్యుత్ సరఫరా కు అంతరాయం

అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం టౌన్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో అత్య వసర మరమ్మత్తులు దృష్ట్యా నేటి ఉదయం 8:00 గంటల నుండి 10:00 గంటల వరకు సుమారు 2 గంటల పాటు మార్కాపురం పట్టణం, వేములకోట,దరిమడుగు గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ అధికారులుశుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరిం చాలని వారు విజ్ఞప్తి చేశారు.

# కుట్టు మిషన్ కేంద్రాన్ని దర్శించిన మాగుంట చందన



అగ్ని న్యూస్, పొదిలి: మార్కాపురం, పొదిలి లో మాగుంట చారిటబుల్ ట్రస్ట్, సింగర్ కంపెనీ ఆధ్వర్యంలో మాగుంట అభిమానులు నడుపుతున్న ఉచిత కుట్టు మెషిన్ శిక్షణా కేంద్రాన్ని యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి సతీమణి చందన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకుంటున్న మహిళలతో కొద్ది సేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరి బ్రహ్మయ్య ,చెరుకూరి ఆదిలక్ష్మి , వెంకటేశ్వర రెడ్డి నరసింహ రెడ్డి, ట్రైనర్ సుశీల తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.






# పాములపాడు లో ఇంటింటికి మన కందుల



అగ్ని న్యూస్, పొదిలి: మండలంలోని పాములపాడు పంచాయతీ లోని ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారం మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి తనయుడు కందుల విఘ్నేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి ని ,ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండలం తెలుగుదేశం నాయకులు, పాములపాడు పంచాయతీ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్ మార్కుల్లో అగ్రగామి శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల



అగ్ని న్యూస్, పొదిలి: ఇంటర్ మార్కుల్లో అగ్రగామి గా పొదిలి శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలవిద్యారిని,విద్యార్థులు నిలిచారని కళాశాల కరస్పాండెంట్ కేవీ రమణారెడ్డి,డైరెక్టర్ వై వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ బోనం శ్రీనివాసరెడ్డిలు తెలిపారు. శుక్రవారం ప్రకటించిన ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలలో విజయకేతనం ఎగుర వేసి వివేకానంద విద్యార్థులకు ఎదురు లేదని నిరూపించిన మాఅధ్యాపకులకు,విద్యార్థిని విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు యాజమాన్యం వారు అధ్యాపక, అధ్యాపకేతర బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీసీ, బై పి సీ, సీ ఈ సి లలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని లతో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. బై పి సీలో టౌన్ ఫస్ట్ సాధించిన గూడూరి వినోద్ కుమార్తె గూడూరి మనస్వి నీ అభినందించారు. యం పి సి 2 వ సంవత్సములో ఎన్. పల్లవి (987/1000),పి. దివ్య (979/1000),బి. కౌసల్య (971/1000)ఎన్. మహేశ్వరీ (984/1000),ఎం. శరణ్య (980/1000), సిఈసీ 2 వ సంవత్సములో కె. రజిత,(941/1000), యం పి సి మొదటి సంవత్సరం లో కె. సాయి కృష్ణారెడ్డి (461/470), ఎస్. కె. రబ్బానీ మస్కాన్ (459/470), ఎన్. పూజిత (453/470),బైపీసీ మొదటి సంవత్సరం లో జి. మనస్వి (428/440), ఆర్. మధు రాగిణి (427/440)కె. ఆదిలక్ష్మి (420/440),సీఈసీ మొదటి సంవత్సరం లో పి. అరవింద (440/500) ఎం. కావ్య (432/500) సీహెచ్. రమ్య (420/500 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ తెలిపారు.



# జగనన్న ..,చంద్రశేఖర్ ల కోసం...

## మేము సైతం సిద్ధం అంటున్న మండల వాలంటీర్ లు

అగ్నిన్యూస్, పెద్దారవీడు: చంద్రబాబు నీచ మాటలతో మమ్మల్ని బాధిస్తే... పేదలకు మంచి చేసిన జగనన్న మా మనసును గెలిచారని ఉపాధి పోయినా పర్వాలేదంటూ జగన్న కోసం పెద్దారవీడు మండలం లో వాలంటీర్ లు రాజీనామా చేశారు.మండలం లోని తంగిరాల పల్లె, బీ. చేర్లో పల్లె ,దేవరాజుగట్టు,కలనూతల,స్థానికవరం గ్రామాలలో విధులు నిర్వహిస్తున్న వాలంటీర్లు జగనన్న, చంద్రశేఖర్ గెలుపు కోసం రాజీనామా చేసేందుకు సిద్ధమై రాజీనామాలు చేశామని పేర్కొన్నారు. మండలం లోని 5 పంచాయతీలోని వాలంటీర్లు అందరూ ముకుమ్మడిగా వారి వాలంటరీ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. ఈరాజీనామా పత్రాలను ఎంపీడీవో రాజుకుమార్ కు అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేరే విధంగా వాలంటరీ వ్యవస్థను ఏర్పాటుచేశారని ఇప్పుడు ఎన్నికలనేపథ్యంలో వాలంటీర్లు రాజీనామా లేకుండా ఎక్కడ ఏ పని చేయకూడదని నియమ నిబంధనలో ఉన్న కారణంగా మండలంలోని వాలంటర్ గా రాజీనామా చేస్తున్నామని ఇదంతా జగన్ అన్న కోసమే చేస్తున్నామని తిరిగి ముఖ్యమంత్రిగా ఆయనని ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ,ఎమ్మెల్యేగా తాటిపర్తి చంద్రశేఖర్ ను గెలిపించు కుంటామని వారు తెలిపారు.









## జగనన్న గెలుపుకోసం.. రాంబాబు మలుపు కోసం వాలంటీర్లు రాజీనామా







అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలం లోని చెన్నారెడ్డి పల్లి, సీతనాగుల వరం, తర్లుపాడు కు చెందిన వాలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు.శుక్రవారం వారు రాజీనామా పత్రాలను ఎంపీడీఓ చంద్రశేఖర్ కు అందజేశారు.రాష్ట్రము లో ఎన్నికల కోడ్ అమలులో ఉండటం తో ప్రజలకు సేవ చేసే అవకాశం లేనందున జగన్ మోహన్ రెడ్డి వెంట తాము నడిచేందుకు సిద్ధం గా ఉన్నామని, జగనన్న గెలుపుకోసం కృషి చేస్తామని, అందుకే తాము రాజీనామాలు చేసి, వైకాపా విజయం కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించండి

### - ప్రచారం నిర్వహించిన మాగుంట చందనా రెడ్డి



అగ్ని న్యూస్, మార్కాపురం: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కోడలు మాగుంట చందనారెడ్డి కోరారు. శుక్రవారం మార్కాపురం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం సమీపంలో ఆమె ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతమ్మతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి, జనసేన, బిజెపి కూటమి తరపున ఎంపీగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసులురెడ్డిని, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కందుల నారాయణరెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున్ , బిజెపి నాయకురాలు మద్దెల లక్ష్మీదేవి, టిడిపి నాయకురాలు మర్రి ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)